keratam.in
కెరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)
www.digital.keratam.in
సోమవారం, 17 జూలై 2023
08

# చల్లంగా చూడు తల్లీ..

- రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు
- లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న డాక్టర్ గడల
- ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన వేదపండితులు
- అమ్మవారికి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు

2



## ఏఐటియుసి పోరాట ఫలితంగానే

# వేతనాల పెంపు హామీ

- హామీలు విస్మరించి మరో ఉద్యమానికి ఉసిగొల్పొద్దు
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా



**శామ్, జూలై16(కెరటం ప్రతినిధి)**
ఏఐటియుసి దశలవారిగా చేపట్టిన పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల పెంపు అమలుకు హామీ ఇచ్చిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అన్నారు. ఏఐటియుసి జిల్లా కార్యాలయం శేషగరిభవన్లో ఆదివారం జరిగిన మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా స్థాయి జనరల్బాడీ, విజయోత్సవ సభ జరిగింది. సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సాబీర్ పాషా మహిళా కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.3వేల గౌరవ వేతనం చెల్లిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించి, జీవోను విడుదల చేశారని, ఆ జీవో అమలుకు నోచుకోకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించామన్నారు. ఉద్యమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన పరిస్థితిలో చట్టబద్ధంగా సమ్మె నోటీసు జారీచేసి వారం రోజులుగా నిరవధిక సమ్మెకు శ్రీకారం చుట్టామని, ఈ సమ్మె ఫలితంగానే జూన్ నెల నుంచి రూ.3వేల వేతనం అమలు చేసేందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. ఈ హామీని అమలు చేయడంతోపాటు గత ఏడాది ఫిబ్రవరిలో జారీ చేసిన జీవో ప్రకారం పెంచిన బకాయి వేతనాలు తక్షణమే విడుదల చేయాలని, వంటకు కావాల్సిన నిత్యావసరాలు, గ్యాస్, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని, అదేవిదంగా కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, భీమా సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ వంట కార్మికులుగా గుర్తించి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి కార్మికులను మోసం చేసి మరో ఉద్యమానికి ఉసిగొల్పొద్దని సూచించారు. సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుత్తుల సత్యనారాయణ, నరాటి ప్రసాద్, జిల్లా నాయకులు వేల్పుల మల్లికార్జున్, యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసుల పుష్పావతి, సత్తెనపల్లి విజయలక్ష్మి, ప్రభావతి, మంగ, క్రాంతి, పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## సర్వేల ఆధారంగానే

# టికెట్లు

- పత్రికల్లో వచ్చిన ప్రకటనలు కాంగ్రెస్ పార్టీ నాయకులు నమ్మొద్దు
- కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క

**శామ్, జూలై16(కెరటం ప్రతినిధి)**
గత రెండు రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆశ్వరావుపేట నియోజక వర్గంలో పోటా పోటీ ఒక వర్గానికి టికెట్ ఇవ్వక పోతే నేను పోటీకి దూరంగా ఉంటా అని సీతక్క శపథం చేసింది అని కొన్ని పత్రికల్లో వచ్చిన ప్రకటనలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు ఎవ్వరూ నమ్మవద్దని, సర్వేల ఆధారంగానే టికెట్ల వస్తాయని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ల కేటాయింపు సర్వేల ఆధారంగా అభ్యర్థుల పని తీరు ఆధారంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపిక చేస్తుందని, తప్పుడు ప్రకటనలు చేస్తున్న వారికి చిత్త శుద్ధి ఉండాలని పేర్కొన్నారు. ఎవరి కోసం ఎవరు త్యాగాలు చెయ్యాల్సిన పని లేదని, పని చేసిన వారికి కార్యకర్తలకు, ప్రజలకు అండగా ఉన్న వారికి పట్టం కడుతారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు ఎవ్వరూ అసత్య ప్రచారాలు నమ్మవద్దని సీతక్క అన్నారు.

## కాలినడకన కదిలి..

# సమస్యలకు పరిష్కారం చూపి..

- ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అడుగులు
- మణుగూరు మున్సిపాలిటీలోని విట్టల్ రావు నగర్ కాలినడకన విస్తృతంగా పర్యటన
- ప్రతి గడపలోని గుండెను తాకేలా సమస్యల పరిష్కారానికి కృషి
- గ్రామాలలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

4



# పడకేసిన అభివృద్ధి

- అధికార బీఆర్ఎస్ పార్టీ పట్టించుకోదు
- బీఎస్పీకి ఒక్క అవకాశం ఇవ్వండి
- బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్

2

# పడకేసిన అభివృద్ధి



- అధికార బీఆర్ఎస్ పార్టీ పట్టించుకోదు
- బీఎస్పీకి ఒక్క అవకాశం ఇవ్వండి
- బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్

**శామ్, జూలై16(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గంలో జరగాల్సిన అభివృద్ధి ఇంకా చాలా ఉందని బీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు.కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు కూలీలైన్ లో ఆదివారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి బీఎస్పీ కార్యక్రమాన్ని నిర్వహించారు.పార్టీ కరపత్రాలను పంపిణీ చేస్తూ వార్డు ప్రజలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధిలో పదేళ్లు వెనక్కు వెళ్లిందని విమర్శించారు.అధికార పార్టీ ఎమ్మెల్యే వనమా ప్రజా సమస్యలను గాలికి వదిలేసి తిరుగుతున్నారని ఆరోపించారు.వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని,ఈ వర్షాకాలంలో అంటురోగాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తామని,రాష్ట్ర వ్యాప్తంగా వీధి దావఖానాలను ప్రారంభిస్తున్నట్లు చెప్పిన ప్రభుత్వం నెలలు గడుస్తున్న వాటి ఊసు ఎత్తడం లేదని ఆక్షేపించారు.నియోజకవర్గ ప్రజలు సైతం ప్రజల మధ్య మమేకమైతు తిరుగుతూ ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే బీఎస్పీ పార్టీకి అండగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు.కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన దగ్గర మాస్టర్ ప్లాన్ ఉందని,ప్రజలు ఈ ఎన్నికల్లో ఆశీర్వదిస్తే అది ఖచ్చితంగా అమలు చేసి తీరుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లి కార్జున్ రావు,జిల్లా కార్యదర్శి చెనిగారపు నిరంజన్ కుమార్,సిద్దంకి మల్లేష్,జర్పుల కళ్యాణ్, గూగులోత్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు



# చల్లంగా చూడు తల్లీ..

- రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు
- లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న డాక్టర్ గడల
- ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన వేదపండితులు
- అమ్మవారికి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు



**శామ్, జూలై16(కెరటం ప్రతినిధి)**

రాష్ట్ర ప్రజలను ఎలాంటి అనారోగ్య సమస్యలు.. ఇబ్బందులు లేకుండా చల్లంగా చూడాలని రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆకాంక్షించారు. హైదరాబాద్‌లోని లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారిని ఆదివారం రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారికి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వేద పండితులు డాక్టర్ గడల శ్రీనివాసరావుకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మ వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రజలు అమ్మవారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో అమ్మవారి ఆశీస్సులతో కలగాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని ,తెలంగాణ రాష్ట్రం సమృద్ధి తో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆశేష భక్త జనవాహినికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. సీఎం కెసిఆర్ నాయకత్వంలో సంక్షేమ ఫలాలు అందరికి అందాలని కోరుకున్నారు. ఆయన వెంట సతీమణితో పాటు రాము యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులున్నారు.





## జనం మెచ్చిన కలెక్టర్ అనుదీప్

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా

**శామ్, జూలై16(కెరటం ప్రతినిధి)**

భద్రాది కొత్తగూడెం ఏజెన్సీ జిల్లాలో పేదల వర్గాల అభ్యున్నతికోసం, ప్రజా సమస్యల పరిష్కారంకోసం అనునిత్యం శ్రమించి జనం మెచ్చిన కలెక్టర్గా అనుదీప్ ఉత్తమ సేవలు అందించారని, ఆయన సేవలు భవిష్యత్తులో జిల్లాకు ఉపయోగపడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా పేర్కొన్నారు. అడిషనల్ కలెక్టరుగా తొలిసారి భద్రాది జిల్లా నుంచి భాద్యతలు చేపట్టి జిల్లా కలెక్టర్గా పదోన్నతితో రెండేళ్ళపాటు విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న సందర్భంగా ఆదివారం కలెక్టర్ అనుదీపన్ను కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ పేదలకు గృహవసతి, పోడు భూముల సమస్య, ప్రాజెక్టుల నిర్వాసితుల సమస్య వంటివాటిపై ప్రత్యేక దృష్టిసారించి వాటి పరిష్కారంకోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించి లక్షలాదిమంది ప్రజల సమస్యల పరిస్కారంకోసం కృషిచేశారని అన్నారు. మరిన్ని పదోన్నతులు సాధించి భవిష్యత్తులో భద్రాది జిల్లాకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.



## అందరినీ చల్లగా చూడు పోచమ్మ తల్లి

### టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు

**శామ్, జూలై16(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ఆ పోచమ్మ తల్లి దీవెనలతో అందరూ సుభిక్షంగా ఉండాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో మహంకాళి అమ్మవారి దేవాలయ నిర్వాహకులు మరియు కాలనీవాసుల ఆహ్వానంపై పోచమ్మ తల్లి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ ఉత్సవాలు జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు కాంగ్రెస్ ను అధికారంలోకి ప్రతి ఒక్కరు తోడ్పాటు ఇవ్వాలని, కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థికే పట్టం కట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ మడిపల్లి శ్రీనివాసులు,చిమట.నాగేశ్వరరావు, విజయ్ కుమార్ మరియు దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక

# బోనాల జాతర

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా



**శామ్, జూలై16(కెరటం ప్రతినిధి)**

ప్రతీఏటా కులమతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి జరుపుకునే పండుగ బోనాల పండుగ అని, అనాదిగా ఈ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని కొత్తగూడెం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని బూదిదగడ్డ ఏరియాలో మహంకాళి దేవాలయంలో ఆదివారం మహాంకాళి అమ్మవారి బోనాల జాతర మహెూత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ కమిటి ఆహ్వానం మేరకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. సాబీర్ పాషాకు ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ కమిటి సభ్యులు ఘన స్వాగతం పలికారు, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను ఆచరిస్తూ వాటిని కొనసాగించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇలాంటి ఉత్సవాలకు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని, రాగద్వేశాలు వీడనాడి ప్రతిఒక్కరు భక్తిమార్గంలో నడిస్తే సమాజం ప్రశాతంగా ఉంటుందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు మెండుగా పండి ప్రతి ఒక్కరు సంతోషంగా చేసుకునే పండుగను కసికట్టుగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు బోయిన విజయకుమార్, పి.సత్యనారాయణచారి, స్థానికులు పల్నాటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.









## గ్రామపంచాయతీ కార్మికులు

# చెవిలో పూలతో నిరసన

**శామ్, జూలై16(కెరటం ప్రతినిధి)**

గ్రామ పంచాయతీ కార్మికుల 11వ రోజు సమ్మెలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బస్టాండ్ సెంటర్ నందు చుంచుపల్లి మండలం, లక్ష్మీదేవిపల్లి మండలం గ్రామపంచాయతీ కార్మికులు చెవిలో పువ్వులు పెట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. 11వ రోజు సమ్మె చేస్తున్న ప్రభుత్వం ఇప్పటివరకు తమ సమస్యలపై స్పందించకపోవడం చాలా దురదృష్టకరమని తెలిపారు. కరోనా లాంటి కష్టకాల సమయంలో కూడా సేవలందించామని, మీరు పెట్టినటువంటి కార్యక్రమాలు పల్లె ప్రగతి, హరితహారం, పల్లె ప్రకృతి వనం వంటి కార్యక్రమాలలో కార్మికులు వారి బుజాస్కంధాల మీద మోసి తెలంగాణ రాష్ట్రానికి అవార్డులు తీసుకొచ్చారని, అట్టి కార్మికులమైన తాము సమ్మె చేస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, జీవో నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రమాదవశాత్తు కార్మికుడు మరణించిన ఎడల పది లక్షల రూపాయల బీమా ఇవ్వాలని గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జనరల్ సెక్రెటరీ కో మహమ్మద్ యూసుఫ్, కో కన్వీనర్ దుంపల అమర్ నాథ్, గౌరవాధ్యక్షులు కిషోర్ కుమార్, సురేష్, వెంకన్న, అనిల్, కనకలక్ష్మి, మంజుల, పూర్ణ, ప్రవీణ్, ఆదిలక్ష్మి, శ్రీకాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# అన్ని విఘ్నాల నుంచి కాపాడు తల్లీ..

- కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు
- ఘనంగా బూడిదిగడ్డ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు
- అమ్మవారికి పూజలు చేసిన ఎమ్మెల్యే వనమా

**శామ్, జూలై16(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం మున్సిపాలిటీ 1వ వార్డ్ బూడిది గడ్డలోని శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలలో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని, అమ్మవారికి పూజలు చేసి, తీర్థ, ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ అమ్మవారి దయతో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలందరూ చల్లగా ఉండాలని, ప్రజలను అన్ని విఘ్నాల నుంచి కాపాడాలని అమ్మవారిని వేడుకొన్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా వెంట మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్లు అంబుల వేణు, విజయ్, సత్యనారాయణ చారి, కోఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య బిఆర్ఎస్ నాయకులు తాండ్ర శీను, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ పూజారులు, స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా బోనాలు

- ఘనంగా 101వ వార్షికోత్సవ బోనాలు
- సబ్జిమండి - నటరాజ్ నగర్ ఉమ్మడి ఆలయాల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహణ..
- తలపైన బోనంతో సామూహికంగా ఆడపడచుల బోనాల ఊరేగింపు
- రెండు కిలోమీటర్ల పొడవున అత్యంత భక్తిశ్రద్ధలతో కదిలివచ్చిన మహిళాలోకం..



హైదరాబాద్, జూలై16(కెరటం ప్రతినిధి)

1922 సంవత్సరం నాటి నుండి ఇక్కడి ప్రాచీన మందిరాలైన శ్రీ నల్లపోచమ్మ, శ్రీ మహంకాళి దేవి అమ్మవార్లకు భక్తిభావంతో బోనాలను సమర్పించి అమ్మవార్లను అప్పటి నుండి నేటి వరకు నిరాటంకంగా అమ్మవార్లకు బోనాలు సమర్పిస్తున్నారు. ఇక్కడి 14 బస్తీవాసులు ఒక కమిటీగా ఏర్పడి ప్రతి సంవత్సరం ఆషాఢ మాసం చివరి ఆదివారం నాడు అమ్మవారికి సామూహిక బోనాలు సమర్పించడం ఒక ఆనవాయితీగా పాటిస్తూ వస్తున్నారు. బోనాల పండుగను పురస్కరించుకుని సబ్జిమండిలోని శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ, శ్రీ మహంకాళి దేవి మందిరం ఉమ్మడి ఆలయాల ఆధ్వర్యంలో 101వ వార్షిక బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లుగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు ప్యాట నంద కిశోర్ తెలిపారు. దీనిలో భాగంగా ఆదివారం నాడు సబ్జిమండిలో వేంచేసియున్న శ్రీ మహంకాళి ఆలయం నుండి మహిళలు సామూహికంగా బయలుదేరి నటరాజ్ నగర్‌లోని శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో బోనాలను సమర్పించనున్నారు. ఈ సందర్భంగా ఏనుగు అంబారీపై అమ్మవారి ఘటాన్ని అతి సుందరంగా అలంకరణ చేసి జానపద కళాకారుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు, వాయిద్యాల సందడి నడుమ మహిళలు, చిన్నారులు, యువకులు ఎంతో ఉత్సాహంగా వెంటరాగ ఊరేగింపును ఎంతో కన్నులపండుగగా నిర్వహించనున్నట్లుగా ఆయన తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేసినట్లు, అదేవిధంగా ప్రభుత్వ శాఖలు, పోలీసు శాఖల సమన్వయం, సహకారంతో ఊరేగింపు జరగనున్నట్లు ఆయన తెలిపారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించి అమ్మవారి కృపను పొందగలరని ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కుడుముల రాకేశ్ ఈ సందర్భంగా ప్రజలను కోరారు. 101వ వార్షిక బోనాల మహోత్సవానికి ఆహ్వానం పలికినవారిలో కోశాధికారి కట్ట శ్రీనివాస్, మరియు గంగపుత్ర సంఘం, అధ్యక్షులు అనందేశీ విజయ్ కిశోర్, కమిటీ సలహాదారులు కట్ట రాజయ్య, గుడబోయిన శివరత్నం, జలగల వేణు, బుర్ర వేణుకుమార్, కట్ట శివరాజ్, కట్ట నర్సింగ్‌రావు, ఆవుశెట్టి శ్యామ్ సుందర్, గాండ్ల నిరంజన్ బాబు కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.





## కాలినడకన కదిలి..

# సమస్యలకు పరిష్కారం చూపి..



- ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అడుగులు
- మణుగూరు మున్సిపాలిటీలోని విట్టల్ రావు నగర్ కాలినడకన విస్తృతంగా పర్యటన
- ప్రతి గడపలోని గుండెను తాకేలా సమస్యల పరిష్కారానికి కృషి
- గ్రామాలలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



శామ్, జూలై16(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని విట్టల్ రావు నగర్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు కాలినడకన విస్తృతంగా పర్యటించారు. గడపగడపకు వెళ్లడమే కాదు ప్రతి గడపలోని గుండెను తాకేలా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తూ ముందుకు వెళు తున్నారు. అందులో భాగంగా స్థానిక ప్రజలతో ముఖాముఖి ఏర్పాటు చేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. ప్రజలతో స్వయంగా వారి దగ్గరికి వెళ్లి ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నానని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, గ్రామాలలో మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించి భవిష్యత్ కాలంలో ఎలాంటి సమస్యలు లేకుండా సత్వర చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నాని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు గురించి గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడి వారితో చర్చించడం జరిగింది. పేదలకు భరోసా ఇస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాలలో కోట్లాది రూపాయలతో అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలను ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఆయన అన్నారు.